50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. NL 18. విడిప్రతి 50 పైసలు శుక్రవారం 8-8-1980

B. A./B. Com.,
(Final)
1. SSC Pass అయినవారు B.A./B. Com.,కు అర్హులు.
2. ఏ విద్యార్హత లేకున్న B. A.,/B. Com., ఎన్ట్రన్స్‌కు అర్హులు.
3. 8th Class Pass అయినవారు, Senior Interకు అర్హులు.
వివరములకు మీ అడ్రసు కలిగిన కవరుకు 35 పై. స్టాంపులు అతికించి పంపండి.
RAJU TUTORIALS
H. O. Near V. R. College
B. O. Opp. Fish Market,
Nellore - Phone : 1843

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 32

కావలి
లతా సినీ థియేటర్లో
వార్నర్ బ్రదర్స్ సమర్పించు
Enter the Dragon
(New print)
ఎంటర్ ది డ్రాగన్
8-8-80 నుండి ప్రతిరోజు 5 ఆటలు ప్రదర్శింపబడును.
[వారం రోజులు మాత్రమే]

# వారం పది రోజులలో కొత్త మంత్రివర్గం?

రాష్ట్రరాజకీయ సంక్షోభానికి సంబంధించి ఈవారంలో కొత్తవిశేషాలేమీలేవు.

రెండుమూడు వారాలనుండి చెప్పుకుంటున్నవే ఈవారమూ చెప్పుకోవాలి. అంతే; ముఖ్యమంత్రిగా డాక్టర్ చెన్నారెడ్డి గారి నిష్క్రమణ ఖాయమని చెప్పాము; ఆపరిస్థితిలో ఈవారం ఎటువంటి మార్పూ లేదు. కొత్తనాయకుడెవరన్నది కొండంత ప్రశ్నగా వున్నదన్నాము; ఆప్రశ్నకు ఈవారమూ సమాధానం దొరకలేదు.

ఈవారంలో సూచాయగా తెలుస్తున్న ఒక కొత్త విశేషపువార్త-చెన్నారెడ్డిగారుపోయి, కొత్త మంత్రివర్గం ఆగస్టుమూడవ వారానికంతా అంటే మరొక వారం పదిరోజుల్లో- ఏర్పడవచ్చునని వూహిస్తున్నారు. ఎ ఐ సి సి పరిశీలకుడుగా నియమింపబడిన భీష్మ నారాయణ సింగ్ ఈలోగా హైదరాబాదు సందర్శించి పార్టీసభ్యుల అభిప్రాయాలను సేకరించవచ్చునని అనుకుంటున్నారు.

**మా రాజకీయ పరిశీలకుడు**

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి రెండవసారి ప్రధానిని కలుసుకొని వచ్చినతర్వాత ఆవార్తలుమాటికి అర్థం తిరిగిందనుకున్నారు. చెన్నారెడ్డి అసమ్మతీయులమధ్య సర్దుబాటుతప్ప, చెన్నారెడ్డి దిగిపోవడమంటూ వుండదని పించింది. శ్రీశైలానికి రాష్ట్రపతిని, పోచంపాడుకు ప్రధానిని చెన్నారెడ్డిగారు ఆహ్వానించడం; 18 తేదినుండి ముఖ్యమంత్రి అనంతపురం, చిత్తూరు పర్యటన కార్యక్రమాన్ని వేసుకోవడం-వీటన్నిటిని బట్టి, నాయకత్వంమార్పు వెనక్కుపోయిందనిపించింది. అసమ్మతీయుల ఆగడాలను సహించం, కబడ్దార్ అంటూ ఢిల్లీ నుండి వెలువడిన ప్రకటన చెన్నారెడ్డి వ్యతిరేకులలో చలువలు కమ్మించింది. అసమ్మతీయులంది పుత్తే ఆర్భాటమేననిపించింది. వారిమాటలు గాలికబుర్లనిపించింది. మొత్తానికి రాష్ట్రరాజకీయాలలో ఒక స్తబ్ధ, నిరుత్సాహ వాతావరణం అలుముకున్నది. కాని అసమ్మతీయులనుచూస్తే, వారి

—కొరవ 6 వ పేజీలో

### ముఖకౌస్త్రం!

నాయకత్వ సమస్య వుత్పన్నమైన తర్వాత హైదరాబాదులో ముఖకాప్తుం ఒకటి ప్రాబల్యానికొచ్చింది. అంటే నాయకులముఖం చూచి, రాజకీయాలను అవగతం చేసుకోవడమన్నమాట. నవ్వుముఖంపెట్టి, సరదాగా మాట్లాడితే, వాతావరణం వారికి అనుకూలంగా వున్నట్లు; ఏ కారణం చేతనైనా బదలికతో ముఖం వాడిపోయి, విసుగ్గావుంటే పరిస్థితులు ప్రతికూలంగా వున్నట్లు లక్ష్యం చెప్తున్నారు.

జ్యోతిషశ్శాస్త్రం, బల్లిశాస్త్రం మాదిరి, ముఖకాప్తుమూ, అసమ్మతి వాదులపుణ్యాన, వెలామణిలోకి వచ్చింది.

# నాయకత్వానికి జనార్దనరెడ్డి పేరు సూచించబడిందా?

హైదరాబాదులో వార్తం ఉత్పత్తి ఎంత జోరుగాసాగుతున్నదో, వాటి ఖండనకూడా అంతేచురుగ్గా సాగుతున్నాయి. ఈవార్తలు ఖండనలతో మామూలు రాజకీయవాది తికమకపడిపోతున్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి కొత్త నాయకత్వానికి ముగ్గురిపేర్లు సూచించారని; ఆపేర్ల వరుసక్రమంలో జనార్దనరెడ్డి, నాగిరెడ్డి, వెంకటస్వామి అని ఒక అసమ్మతివర్గం మంత్రి అన్నారు. అసమ్మతి మంత్రేమి సమ్మతి సభ్యులుకూడా ఒకరుచెప్పారు కాని అది నిరాధారం అని అధికారమంత్రి వెలిబుచ్చారు.

**వదంతులు-ఖండనలు**

కొత్తనాయకత్వానికి ఢిల్లీలో జనార్దనరెడ్డి పేరు కూడా వినబడుతున్నదని,

—కొరవ 6 వ పేజీలో

శ్రీ లక్ష్మీ నర్సరి

*

మావద్ద మేలైన నిమ్మమొక్కలు దొరుకును.

కావలసినవారు
శ్రీ లక్కు మల్లారెడ్డి
[చిత్తలూరు గ్రామం, రాపూరు తాలూకా
నెల్లూరు జిల్లా]
గారిని సంప్రదించవలయును.

నెల్లూరులో సంప్రదించవలసినవారు :
శ్రీ సుదర్శన టింబర్ ట్రేడర్స్
సుభాష్‌చంద్రబోస్ రోడ్,
నెల్లూరు ఫోన్ : 1189

బస్సు రూటు : నెల్లూరు — చేజర్ల
అదూరుపల్లి నుండి చిత్తలూరు 2 మైళ్లు.
చేజర్ల ఫోన్ : 36

సబ్సిడీ మంజూరుపథకం

సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ
నెల్లూరు — 3.

నెల్లూరు జిల్లాలో చిన్న నీటివనరుల క్రింద ఐదు ఎకరముల నుండి పది ఎకరముల మెట్టభూమి కలిగిన రైతుల సౌకర్యము కొరకు భారత ప్రభుత్వమువారు బావులత్రవ్వకము, ఫిల్టరు పాయింట్లు మరియు పంపుసెట్లు సరఫరాకు సబ్సిడీ ఇచ్చు స్కీమును మంజూరు చేసియున్నారు. దీనిక్రింద రైతులు ఏదేని బ్యాంకు నుండి పై పనుల నిమిత్తము ఋణము పొందవలసి యుండును. తాలూకా వ్యవసాయాభివృద్ధి బ్యాంకులు, జాతీయము చేయబడిన మరియు ఇతర బ్యాంకులు పై కార్యక్రమము క్రింద ఋణముల మంజూరు చేయుటకు సిద్ధముగా యున్నవి. దీనిలో మంజూరు చేయబడిన ఋణములపై నూటికి 20 వంతున ఒక్కొక్క రైతుకు రు. 3000/-లు మించకుండ ఈ సంస్థచే సబ్సిడీ మంజూరు చేయబడును (ఒక ఎకరా మాగాణి (పంజ) భూమిని రెండు ఎకరముల మెట్టగా పరిగణింపవలెను. భార్య, భర్త, మైనరు పిల్లలు ఒకే కుటుంబముగా పరిగణించబడి అందరి పేర్లతో వున్న భూమి కలిపి పది ఎకరముల మెట్టకు మించి వుండకూడదు. కాన జిల్లాలో రైతులు ఈ అవకాశమును వినియోగించుకొని వారి వారి సమితి మండలాధికారుల ద్వారా పూరింపబడిన రెండు దరఖాస్తు ఫారములను పంపిన, సరిగా వున్నవాటిని బ్యాంకులకు ఋణముల కై పంపబడును.

ప్రాజక్టు ఆఫీసరు.
సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ,
నెల్లూరు - 3.

## మామిడి....నిమ్మ....జామ....

# ఆకులు పరిశీలించి ఎరువులు వాడితే అధిక దిగుబడి!

సిద్దారెడ్డి ఈశ్వర రెడ్డి
డి. వి. రాఘవరావు
బి. నరసింహారావు
(గుజరాత్ వ్యవసాయ విశ్వ విద్యాలయం)

బహువార్షికాలైన మామిడి, నిమ్మ, జామ మొదలైన పండ్లచెట్లకు, పోషక పదార్థాలు ఎంత అవసరమో తెలుసుకొనేందుకు, వాటిని తోటల్లో పెంచడం వీలవదు. పోనీ, పొలంలో పెరిగే చెట్లమీద ప్రయోగాలు చేద్దామంటే అదీ సాధ్యం కాదు. కారణం, ఈ చెట్లు ఎక్కువ విస్తీర్ణం, బాగా లోపలకు పోయిన వేళ్ళు కలిగివుంటాయి. అదీగాక ఒక జాతికి చెందిన చెట్లలోనే పలువిధాలైన వ్యత్యాసం గలిగివుంటాయి. అందువల్ల పండ్లచెట్ల విస్తరణకు అనుకూలంగావుండేట్లు. ఎక్కువ నేలనుచిరిపెట్టడం జరుగుతుంది. నేలలో కూడా వ్యత్యాసంవుంటుంది. అటువంటి సమయంలో ఈ చెట్లమీద జరిపిన పరిశోధన ఫలితాలను గణాంక పరిశీలన చేసేందుకు వీలవదు. అలాగని పండ్లచెట్ల పోషకవిషయమై పరిశోధన ఆపివేయడం వీలుకాదుగదా!

ఈ సమస్యలన్నిటినీ అధిగమిస్తూ, పండ్లచెట్ల పోషకపదార్థాల అవసరాలను గుర్తించేనిమిత్తం "పండ్లచెట్ల ఆకుల పరిశీలనాపిధానం" ఎక్కువ నమ్మకమైన పద్ధతిగా వాడడం జరుగుతోంది.

గత మూడుదశాబ్దాలుగా పండ్లచెట్ల పెంపకంలో చెట్లపోషణకు తగినంత ప్రాముఖ్యత యివ్వడం జరిగింది.

వివిధ పండ్లరకాలలో, ముఖ్యంగా నిమ్మ, శీతాకాలంలో ఆకురాల్చు పీచ్ లాంటి చెట్లమీద విపరీతమైన పరిశోధనలు జరిపి ఆకులలోని పోషకపదార్థాల పరిశీలనద్వారా చెట్లకు ఎరువులను శాస్త్రీయంగా అందించవలసినది సిఫారసు చెయ్యబడుతూంది.

చెట్లపోషకావసరాలను గుర్తించేందుకు ఆకుల పరిశీలనలోని ముఖ్యోద్దేశం, ఆకులు అన్ని జీవప్రక్రియలకు స్థావరాలుగా వుండడమే. ఇందుకుగాను, తగిన విధంగా, ఆకుల నమూనాలు సేకరించి, ఆ నమూనాలలోని పోషకపదార్థాలను నిర్ణయించి, ఆ ఫలితాలను, నేలలోని పోషకపదార్థాల స్థితితో, చెట్ల దిగుబడితోగల సంబంధాన్ని నిరూపించినపుడు, శాస్త్రీయంగా చెట్లకు అవసరమయిన పోషకపదార్థాల మొత్తాన్ని సిఫారసు చేయవచ్చు.

ఆకువయస్సు, కొమ్మ మీద ఆకువున్న భాగం, చెట్టుమధ్యభాగంనుంచి ఆకువున్న దూరం, నేలనుంచిఆకువున్న ఎత్తు, కొమ్మల యొక్క పొడవు, కాయలు యిచ్చుసామర్థ్యం ఆకుల నమూనాలు సేకరించేసమయం, చెట్టుయొక్క ఆరోగ్యస్థానం మొదలగు అంశాలు ఆకులలోని పోషకపదార్థాలలో మార్పులు కలిగించవచ్చు.

ఇవేగాక, నేలస్వభావం, ఋతువు, నేలలోని ఉష్ణోగ్రత, ఆకుమీదపడే సూర్యకాంతియొక్క తీవ్రతకూడా, ఆకులలోని పోషకపదార్థాల స్థితిగతులను నిర్ణయిస్తాయి.

చెట్లయొక్క పోషకపదార్థాల స్థితిని పరిశీలించినచో, ఎరువుల ఎంతమొత్తములో వేయాలి, ఎప్పుడువేయాలి, ఎలా వేయాలనేది తెలుసుకునేందుకు, తద్వారా చెట్లదిగుబడి పెంచేందుకు ఆస్కారం వుంది. చెట్ల పోషకపదార్థస్థాయినిబట్టి దిగుబడినికూడా షుమారుగా ముందుగానే అంచనావేయవచ్చు.

ఇతరపద్ధతులతో పోల్చితే, 'చెట్లఆకుల పరిశీలనావిధానం' ఒక్కటే ఎక్కువ నమ్మకమైనపద్ధతిగా కనబడుతూంది. ఆపిల్‌చెట్ల నత్రజని పోషణమీద జరిపిన ప్రయోగాలవల్ల, భూపరిశీలనలకన్నా, ఆకుల పరిశీలనే మెరుగని రుజువయింది.

ఆకులు జీవక్రియలకు స్థావరాలుగా ఉండడంవల్ల, ఎక్కువమంది ఫలవృక్షపోషణ నిపుణులు, ఎక్కువ పండ్లచెట్ల పోషకపదార్థస్థితిని కనుగొనేందుకు, చిన రకు ఆకులనే సూచికగా అంగీకరించడం జరిగింది. ఋతువులతోపాటు, ఆకులలోని పోషకపదార్థాల స్థితిగతులుకూడా మారతాయనే సత్యాన్ని కూడా విపిరశాస్త్రజ్ఞులు గుర్తించారు.

ఆకులలోని పోషకపదార్థ పరిశోధనల వలన పోషకపదార్థలోపాలనేగాక, వాటి ఎక్కువలనుకూడా గుర్తించవచ్చు. తద్వారా నేలసారాన్ని యాజమాన్య పద్ధతులవల్ల మార్చవచ్చు. అంటే, నేలలో ఎరువులు వేయాలా, వద్దాఅనేది, ఆకుల పోషకపదార్థ పరిశీలనవలన నిర్ణయించవచ్చు. చెట్టురకాన్నిబట్టి ఆకుల పోషకపదార్థం మారడంకూడా గుర్తించబడింది.


దక్షిణ రకపు మామిడికాండాలలో, 'లాంగ్రా' రకంలోకన్నా, పొటాషియం తప్ప మిగిలిన పోషకపదార్థాలు ఎక్కువగావున్నట్లు 'హేదా' రకపు మామిడి ఆకులలో నత్రజని, భాస్వరం; 'జిల్' 'పర్విజా', 'కెంట్' రకాల ఆకులలో కంటె ఎక్కువగా వున్నట్లుతెలిసింది.

'వేలెన్సియా' అనే నారింజ ఆకులలో నత్రజని, భాస్వరం మొత్తాలు ఎక్కువ కాపుకాసిన సంవత్సరంలో తక్కువగాను, కాపు తక్కువ సంవత్సరంలో ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగింది.

ఆకు వయస్సు, ఆకులలోని పోషకపదార్థాల స్థితిమీద ఎక్కువ ప్రభావంగల్గివున్నది. నిమ్మ ఆకులలో మొదటి ఐదు మాసాలలో పోషక పదార్థస్థితి త్వరితంగా మారుతున్నట్లు, ఆతర్వాత నిలకడగు వున్నట్లు పరిశోధనాఫలితాలు తెల్పుతున్నాయి.

ప్రతినెలా, 'లాంగ్రా' మామిడిచెట్లను నరికివేసి, వివిధ భాగాల్లో పోషకపదార్థస్థితి

—కొరవ 8వ పేజీలో




## స్వేదఫలం

—'రసిక'

పేలకొంపలార్చి నేంమాళిగలందు
కూడబెట్టినట్టి సైరిగాదు;
నల్లధనముగాదు, కొల్లగొన్నదిగాదు
నాదుసొమ్ము నిజము స్వేదఫలము.

కోటివాని నోటి కూటి కడ్డుతగిలి
వమ్మ జలికి తిన్నసొమ్ముగాదు;
నడ్డివిరుగ వడ్డి నంజుకొన్నదిగాదు
నాదు సొమ్ము నిజము స్వేదఫలము.

దొడ్డత్రోవవీడి దొడ్డిదారులబడి
మేసినట్టి దొంగ మేపుగాదు;
తేరదొరికినట్టి తీపిబెల్లముగాదు
నాదుసొమ్ము నిజము స్వేదఫలము

లక్షలాది జనుల లబలబలాడంగ
లాటరీల గెల్పు లక్షగాదు;
తరతరాలనాటి తాతముత్తుడగాదు
నాదుసొమ్ము నిజము స్వేదఫలము.

కల్లలెన్నో బలికి కత్తిసరుకులమ్మి
కొన్నవారికంట మన్నుగొట్టి
వర్తకమ్ము పేర బడసినట్టిదికాదు
నాదు సొమ్ము నిజము స్వేదఫలము

ఒరుల చెమటకోత, పరులరక్తమురోత
పంచుకొన్నపిడి వంటగాదు;
దేబిరించి జనుల తెమ్ముకొన్నదిగాదు
నాదుసొమ్ము నిజము స్వేదఫలము.

లంచమొంకు కలిసి ప్రవహించినదికాదు
నియతితప్పలేదు, నిందలేదు
ఆత్మహానిలేదు, అన్యపీడనలేదు
నాదుసొమ్ము నిజము స్వేదఫలము.

తృణమొ పణమొ చాలు, తృప్తితోడీవిలు;
లేనివారికింత దానమిత్తు
నాదుసొమ్ము నిజము స్వేదజన్యమనెడు
భావనమ్మెనాకు భాగ్యకోటి.

ఎవనుచేయిపైచి ఎవ్వడిల్లు పడకు
నేటికాలమందు నిర్భయముగ
ఆతడుధన్యజీవి, అతడుదైవసముడు
మానవత్వమునకు మకుటమతడు

## ఆకాశం - జీవితం

—అద్దేపల్లి సుచిత్రాదేవి

అంతులేనిది ఆకాశం
లోతు తెలియనిది మానసం
ఆకాశంలో చుక్కలెన్నో
మనసులో కోర్కెలన్ని

గగనంలో తేలిపోయే మేఘాలు
హృదయంలో పొగిపలాడు వూహలు
నింగినుంచి కురియు వర్షము
కలలు కరిగిపోయిన దుఃఖము

అంబరాన మెరుపులు
అపుడపుడూ కలిగే సంతోషాలు
ఇంద్రధనసు వలపు
చంద్రగుడి మమత

అనుకున్న వన్నీ నెరవేరితే బ్రతుకు వెన్నెల హాయి
అన్నీ అవాంతరాలైతే బ్రతుకు చీకటిరేయి
అందుకే నేనంటాను
పోల్చిచూస్తే ఆకాశం
ఓ మనిషి జీవితం!

## ప్రాణంలేని జెండా

—కస్తూరి వేణుగోపాల్

ప్రాణంలేని యీ జెండా
పేదవాని కొనప్రాణంలా-
బుసకొడుతున్న నాగైగాలి
కసిగా విసిరేస్తున్న వైపుకు-
రేపో....మాపో.... అన్నట్లు
'రెపరెప'లాడుతోంది!
ఆవిష్కరించేవారి అంతరంగాన్ని
అందరికీ తెలిపేందుకు.
రంగురంగుల పూలను రాలుస్తున్నది!

# పాల్గొనండి!

# శంకరాభరణం సినిమా పోటీ

మీ ఉత్తమాభిరుచికి రూపమైన శంకరాభరణం సినిమా పోటీలో


పాల్గొని కార్యసాధకులకు సంతృప్తినిచ్చే సిజర్స్ వారి

## 25,000 రూ. లకు పైగా బహుమతులను పొందండి!

వంశీ ఆర్ట్ థియేటర్స్ హైదరాబాదు వారు నిర్వహిస్తున్న ఈ పోటీలో పాల్గొనడం చాలా సులభం! మీరు చేయవలసినదల్లా- ఈ క్రింద ఇవ్వబడిన 5 ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి, సిజర్స్ సిగరెట్ నాణ్యత మీకెందుకు యిష్టమైనదో 20 పదాలకు మించకుండా వ్రాయండి. ఈ ప్రకటనా పత్రాన్నే మీ ఎంట్రీ ఫారముగా ఉపయోగించవచ్చు. ఒకటికన్న ఎక్కువ ఎంట్రీలు పంపదలచుకున్నవారు ఎంట్రీ ఫారములను మీ దగ్గరలోవున్న సిగరెట్ షాపుల్లో తీసుకోవచ్చు. ఒకరు ఎన్నైనా ఎంట్రీలను పంపవచ్చును. ఈ పోటీలో పాల్గొనడానికి ప్రవేశ రుసుము లేదు. కాని ప్రతి ఎంట్రీ ఫారముతోబాటు జులై 1980 నుండి తయారయిన 20 సిజర్స్ సిగరెట్ పాకెట్ లోపలి అట్టల్ని (INNER FLAPS) జతపరచండి!

### – ఆకర్షణీయమైన బహుమతులు –

మొదటి బహుమతి :



★ రాయల్ ఎన్‌ఫీల్డ్ 'బులెట్' మోటర్ సైకిల్ లేదా—12,500 రూ. లు

రెండవ బహుమతి :




★ 'లాంబి' స్కూటర్ లేదా—8,000 రూ. లు

మూడవ బహుమతి :



బుష్ టేప్ రికార్డర్ కమ్ ట్రాన్సిస్టర్ లేదా—2,000 రూ. లు

10 కన్సొలేషన్ బహుమతులు :



ఫిలిప్స్ టు బ్యాండ్ ట్రాన్సిస్టర్

మరియు 51 యితర బహుమతులు



శంకరాభరణం ఎల్. పి.

నిబంధనలు :

1. మీ ఎంట్రీ ఫారములు కొట్టివేతలు లేకుండా శుభ్రంగా వుండాలి. లేని యెడల పోటీకి స్వీకరించబడవు.
2. ఒకరు ఎన్నైనా ఎంట్రీలు పంపవచ్చును. కాని ప్రతి ఎంట్రీ ఫారముతో బాటు జులై 1980 నుండి తయారుకాబడిన 20 సిజర్స్ సిగరెట్ పాకెట్ లోపలి అట్టల్ని జతచేసి పంపాలి.
3. మీ ఎంట్రీలు మాకు సకాలములో అందకపోయినా, పోస్టులో పాడయినా, పోయినా మేము బాధ్యులము కాము.
4. సరయిన జవాబులు వ్రాసినవారికి మాత్రమే బహుమతులు లభిస్తాయి. ఒకరికన్నా ఎక్కువమంది సరయిన జవాబులు వ్రాస్తే ఉత్తమమైన సిజర్స్ స్లోగన్ వ్రాసినవారు బహుమతికి అర్హులు.
5. తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఈ విషయంలో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలకి అవకాశం వుండదు.
6. 18 సంవత్సరాలకి పైబడిన భారతీయ పౌరులందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చును. వంశీ ఆర్ట్ థియేటర్స్ సభ్యులు, ఐ. టి. సి. లిమిటెడ్ హిందూస్తాన్ థాంప్సన్ అసోసియేట్ లిమిటెడ్., క్లారియన్ అడ్వర్‌టైజింగ్ సర్వీసెస్ లిమిటెడ్., ఉల్కా అడ్వర్‌టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగస్తులు వారి బంధువులు ఈ పోటీకి అనర్హులు.




ముగింపు తేది :

సెప్టెంబర్ 30 1980

కార్యసాధకులకు సంతృప్తినిచ్చేది.

* లభ్యమయితేనే

**ఎంట్రీ ఫారము**

ఈ క్రింది ప్రశ్నలకు సరయిన జవాబులను ✓ తో గుర్తించండి :

(1) శంకరశాస్త్రితో తులసి ఎన్నిసార్లు ముఖాముఖి మాట్లాడింది?
ఒకసారి    రెండుసార్లు    అసలు మాట్లాడలేదు

(2) 'రాగం - తానం - పల్లవి' పాటకి నృత్యచిత్రీకరణ ఏ ఆలయ ప్రాంగణంలో జరిగింది?
హంపీ    హళేబీడు    మహాబలిపురం

(3) చిత్రకథకు సంబంధం లేకుండా ప్రముఖంగా కనిపించిన పాత్ర యేది?
జట్కావాడు    సుబ్బయ్యశెట్టి    లాయర్ క్లయింట్

(4) 'దొరికేవారెవరురా' పాటని రాసినవారెవరు?
త్యాగరాజు    వేటూరి    వాసుదేవాచారి

శంకరాభరణం సినిమాకుగాను జాతీయ బహుమతి పొందినవారెవరు?
జానకి    వాణీజయరాం    సోమయాజులు

నాకు సిజర్స్ నాణ్యత ఎందుకు నచ్చిందంటే ____________________

(20 పదాలకు మించకుండా వ్రాయండి)

పేరు................................ వయస్సు..............

చిరునామా : ____________________

ఎంట్రీలు పంపవలసిన చిరునామా : వంశీ ఆర్ట్ థియేటర్స్, 1-8-702/31, నల్లకుంట, హైదరాబాద్ - 500 044

— మీ ఎంట్రీలను ఈ క్రింది వారికి కూడా పంపవచ్చును. —

**మెస్సర్స్ బోంబే ట్రేడింగ్ కార్పొరేషన్** ఫోన్ : 248

21/309, పెద్దబజారు, నెల్లూరు - 524 001

చట్టబద్ధమైన హెచ్చరిక : సిగరెట్ త్రాగుట ఆరోగ్యానికి హానికరం

Statutory Warning : Cigarette Smoking is injurious to health

# లక్ష అయినా ఖర్చుకానిదే సినిమా రచయిత కాడట!

మా మద్రాసు సినీ ప్రతినిధి
'పాదుషా'

సినిమా రచయితలకు కొన్ని ప్రత్యేక లక్షణాలుంటాయని సినిమా దర్శకులు కొంతమంది నమ్ముతారు. బయట యెంత పెయ్యితిరిగిన రచయిత అయినా సినిమా ప్రఖ్యాత రచయితగా చలామణీ కావడం కష్టం అంటూ వుంటారు కొందరు సినిమా వాళ్ళు. సినిమా రచయితలంటూ ప్రత్యేకంగా పుట్టరండీ బాబూ అని యెంతచెప్పినా వాళ్ళ చెవికెక్కదు. సిటింగ్సు (కథమీద కూర్చోవడం) పేరుమీద రెండుమూడు నెలలు, పది పాతికవేలు, (మందులూ, విందులూ) ఖర్చుపెట్టని కాని వారు సినిమా రచయిత కాదు. చిన్నసాయంత్రం ఒక మిత్రుడన్నాడు- పాతిక ముప్పయిలక్షల పెట్టి తీసున్న సినిమాకి కనీసం లక్ష రూపాయలైనా ప్రఖ్యాత ఖాతాకింద ఖర్చు పెట్టించని రచయిత నిర్మాతల కళ్ళకి యెలా ఆనుతారు? అని. యిలాగేవుంది పరిస్థితి ప్రస్తుతం.

ఊరుమ్మడి బ్రతుకులు, ప్రాణంఖరీదు, నాయకుడు వినాయకుడు, కమలమ్మ కమతం వంటి సినిమాల రచయిత, ప్రముఖ రచయిత సి. ఎస్. రావు సినిమాలకి పనికిరాడని ఈ మధ్యనే రెండు సినిమాలు తీసిన ఒక దర్శకుడు నాతో అన్నాడు. బి. ఎస్. నారాయణ, ప్రత్యగాత్మ, ఈరంకి శర్మ వంటి హేమాహేమీ దర్శకులకి ఆ మాత్రం 'సినిమా జ్ఞానం' లేకనే సి. ఎస్. రావుని పరిశ్రమకి తీసుకొచ్చారా? ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి సంఘటనలు, ఆవాకులు చవాకులూ యెన్నో పేలుతుంటాయిక్కడ.

ఒక నిర్మాత తన చిత్రం ద్వారా ఒక రచయితని సినిమారంగానికి పరిచయం చేయాలనుకున్నాడీమధ్య. ఆ రచయిత కొత్తవాడే అయినా, ఆధునిక ఆంధ్ర సాహిత్య రంగంలో కొద్దోగొప్పో పేరున్నవాడే. సినిమా ప్రక్రియపట్ల అవగాహన వున్నవాడే. దర్శకుడు వచ్చారు రంగంలోకి. నిర్మాత అంతకు ముందు రెండుసినిమాలు తీసివున్నాడు. తను టెక్నీషియన్సు పలానావాళ్ళయితే బావుంటుందనుకొన్నానని, దర్శకుడికి వేరే అభిప్రాయముంటే చెప్పమనీ అడిగాడు. దర్శకుడు ఒక లిస్టుచెప్పాడు. అందులో యిప్పుడు అత్యధిక పారితోషికం తీసుకొంటున్న రచయిత, పాటల రచయితా, సంగీతదర్శకుడు వున్నారు. పీల్డులో టాప్‌లోవున్న రైటర్ని పెట్టుకుంటే చెప్పుకోడానికి బావుంటుంది. అంటే ఒక పెద్దరచయితనీ, పెద్దసంగీత దర్శకుణ్ణి పెద్దనిర్మాతనీయిస్తే సినిమాతీసియిస్తాను అని అర్థమా? కొత్త టెక్నీషియన్స్ విషయంలో ఇటువంటి దర్శకులు అవలంబించే పద్ధతినే, వీళ్ళని తొలిసారి దర్శకుల్ని చేసిననిర్మాతలు కూడా అనుసరించివుంటే ఈ దర్శకమ్మన్యులు యెక్కడో క్లాపులుకొడుతూవుండే వారుకదా? విషయంతెలిసిన రచయిత, యితర టెక్నీషియన్సు (వాళ్ళు కొత్తవారైనా, పాతవారైనా) వుంటే నేను మంచిసినిమాతీయగలననే ఆత్మవిశ్వాసం లేనిదర్శకులు వరుసగా మేధాశక్తిమీద ఆధారపడి, పేరు సంపాదించుకునే వరాన్ని భుక్కులుగా పిలవబడరా?

## తెలుగులో కోషిష్!

గతంలో దొంగ-దొర, జాతర చిత్రాలు నిర్మించిన సౌమ్యసినీఆర్ట్సువారు ఇప్పుడు హిందీలో విజయవంతమైన చిత్రం "కోషిష్"ను తెలుగులో తీయడానికి సన్నాహాలుచేస్తున్నారు. కమల్‌హాసన్, సుజాత ప్రధానపాత్రధారులు. దర్శకుడు టి. ఎస్. బాలు, నిర్మాత ఆర్. ఎస్. రామరాజు, సంగీతం ఎం. ఎస్. విశ్వనాథన్.

కోషిష్, సంజీవ కుమార్ నటనా జీవితంలో ఒక కలికి తురాయి. వ్యాపారపరంగా విజయవంతం కావడమే కాదు, ఆచిత్రం ఆయన మీద అవార్డుల వరంపర కురిపించింది. ఆచిత్రానికి మనవాళ్ళు ఎంత మాత్రం న్యాయం చేయగలరో చూడాలి; న్యాయం చేయకుంటే పోయింది, ఖూనీ చేయరనే ఆశిద్దాం.

## సిందూరమా, సింధూరమా?

ఈమధ్య ఒకపాటవిని ఒకమిత్రుడు నాకు ఫోన్‌చేశారు: సిందూరం కరెక్టా, సింధూరం కరెక్టా అని? నాకుతెలిసిన మన నిఘంటువుల్లో సిందూరమేకాని సింధూరం లేదు. "సిందూరము" అంటే కుంకుమ. "తొలిసంజవేళలో" అని ప్రారంభమవుతుందట ఆపాట. అందులోవుందట యీ ప్రయోగం: పాటరాసినవారికి యింతచిన్న విషయం తెలియదని అనుకోలేముకనుక, పాడిన ఉచ్చారణదోషం అయివుంటుంది అన్నానునేను. ఎందుకో నామిత్రుడికి ఆ సమాధానం నచ్చలేదు. మీరెప్పుడూ యింతే, రైటర్స్‌ని వెనకేసుకొస్తారు' అన్నాడు. ఇంతకీ ఈ పాట యేసినిమాలోదో ఎలాతెలియడం? (నా మిత్రుడు రేడియోలో విన్నాడట పాట మొదట అయ్యాక.)

## రెండవ శంకరాభరణం

శంకరాభరణంతో ఒక్కసారి ఆగా ఖానిలెగిసిన దర్శకుడు విశ్వనాథ్ ఇకొక సంగీతప్రధానచిత్రం నిర్మిస్తున్నారు. 'సప్తపది' పేరిట తీయబోతున్న యీ చిత్రంలో నటులందరూ కొత్తవారేనట. వేటూరి, బంధ్యాల, కె. వి. మహదేవన్ వగైరా శంకరాభరణం యూనిట్ అంతా ఈ చిత్రానికి పనిచేస్తుందట. అంటే రెండో శంకరాభరణం అన్నమాట.

## జయప్రదకు హిందీగిరాకీ!

తెలుగు గ్లామర్ నటి జయప్రదకు ఇప్పుడు హిందీరంగంలో మంచిగిరాకీ ఏర్పడింది. 'వయసుపిలిచింది' హిందీ చిత్రంలో రాజేష్‌ఖన్నా సరసన 'సర్గం'లో అమితాబచ్చన్ ప్రక్కన 'బంగారులక్ష్మి' హిందీ వెర్షన్‌లో శశికపూర్ ప్రక్కన జయప్రద నటిస్తూంది.

## నెల్లూరు యువకుడి చిత్రం

నెల్లూరుయువకుడు టి. సాయిప్రసాద్ శ్రీకృష్ణకళామందిర్ బేనరు మీద ఒక ఒకచిత్రం తీస్తున్నారు. దీనికి కనకమాలక్ష్మి అని నామకరణం జరిగింది. సహకారదర్శకుడిగా పరిశ్రమలో చాలా కాలంనుంచివున్న మదన్‌మోహన్ ఈ చిత్రానికి దర్శకుడు. చంద్రమోహన్ దీప, ఈశ్వరరావు, సత్యనారాయణ ప్రభృతులు నటులు.

నెల్లూరీయులకు సినిమా మోజు మరీ ఎక్కువన్నమాటే.

## కొత్తచిత్రాలు

సినిమారంగంలో తలమునకలుగా మునిగివున్న మరొక నెల్లూరీయుడు శ్రీ రావుల అంకయ్యగౌడ్ ఇప్పుడు ఇంకొక కొత్తచిత్రనిర్మాణం ప్రారంభించారు. 'కొత్తజీవితాలు' పేరిట మాటలు మొదలైన ఈ చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, శ్రీదేవి, సుజాత తదితర హేమాహేమీలంతా నటిస్తున్నారు.

## హీరో రామకృష్ణ సొంత చిత్రం

కథానాయక పాత్రధారి రామకృష్ణ సొంతంగా ఒక చిత్రాన్ని నిర్మించనున్నాడని విశ్వసనీయంగా తెలియవచ్చింది. దాసరి నారాయణరావు దర్శకుడట. ఇతర వివరాలు త్వరలో తెలుస్తాయి ★

- ★ తెలుగులో కోషిష్
- ★ సిందూరమా, సింధూరమా?
- ★ విశ్వనాథ్ రెండవ శంకరాభరణం
- ★ హిందీ సీమలో జయప్రద జోరు






FERTILISERS STAR BRAND SHAW WALLACE & Co. LTD.

## పసిపాపలకు పాలు పుష్టి
## "పైరులకు పుష్టి
## షావాలెస్
# నక్షత్రం మార్కు
# స్టార్ జింక్"

## చిలు పోషక పదార్థము

పొలాల్లోని తుత్తునాగపు లోపము తీరుస్తుంది - మేలైన స్టార్‌జింక్!

పొలాల్లో పచ్చని పంటలు పండుటకు అత్యావశ్యకమైనది తుత్తునాగపు ధాతువు! ఈ ధాతువు లోపించిన పొలాల్లో పంటలు ఏపుగా పెరుగదు.
మరియు ఆకుపచ్చగా కన్నులకింపునిచ్చే పైరులు పచ్చరంగును కోల్పోయి తెల్లగా నగును. అందువల్ల దిగుబడులు తగ్గిపోతాయ్.
తుత్తునాగ ధాతువు, అధికముగా లభించే స్టార్ జింక్ వేసిన పొలాల్లో పండే వరి, వేరుశెనగ, మిరప, ప్రత్తి, జొన్నలవంటి అన్ని పైర్లు చాలా పుష్టిగా పెరిగి సమృద్ధిగా లాభాల నిస్తాయ్.
మీ పొలాల కవసరమైనంత తుత్తునాగ ధాతువు నందించే షావాలెస్ వారి నక్షత్రం మార్కు స్టార్ జింక్ వాడి దిగుబడులను పెంపొందించి అధిక లాభాలు పొందండి.

నమ్మదగిన నక్షత్రం
సిరులొసగే నక్షత్రం
షావాలెస్ నక్షత్రం మార్కు




PADA 101

మా హృదయాంతరాలలో నిల్చిన మూర్తి
మా అభివృద్ధికారకులు, అనురాగంతో
మమ్ములను తన హృదయంలో దాచుకొన్న ప్రేమమయుడు

మా తండ్రి

## రేబాల కోదండరామ రెడ్డిగారు

నాల్గవ మాసపు

# ద్వితీయ వర్ధంతి

11-8-80 తేది నెల్లూరు జవహర్‌లాల్ రోడ్డు
16/2950-1 మా వసతి గృహమున జరుపబడును.

వారి పవిత్రాత్మకు
మా శ్రద్ధాంజలులు



— కుమారులు —
రేబాల రంగారెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, సుబ్బరామ రెడ్డి.



ఆడిటరుగా అచిర కాలంలో
అగ్రస్థానాని కొచ్చి
ఆప్తబంధువులకు, అశేష మిత్ర
అభిమాన కోటికి దూరమైన

## కీ॥ శే॥ దుగ్గిశెట్టి సత్యనారాయణగారి

# ప్రథమ వర్ధంతి

14-8-80 తేది నెల్లూరు నవాబుపేట ముకుందాపురంలో
వారి స్వగృహమున జరుగును. ఈ సమయంలో ఆ అమృత
హృదయుణ్ణి సంస్మరిస్తూ ప్రేమాంజలి ఘటిస్తున్నాము.

దుగ్గిశెట్టి రమాదేవి (భార్య)
,, విజయ
,, అనూరాధ
,, సువర్ణ (కుమార్తెలు)

దుగ్గిశెట్టి వెంకటరత్నంశ్రేష్ఠి
,, సుబ్రమణ్యంశ్రేష్ఠి
,, కృష్ణయ్యశ్రేష్ఠి
,, బలరామయ్యశ్రేష్ఠి (సోదరులు)

నూనె ఆదిశేషయ్య అండ్ బ్రదర్స్.
శ్రీ వాసవి షామియానా హైరర్స్.
శ్రీ వాసవి ఫర్నిచర్ హైరర్స్
శ్రీ వాసవి కిరణా మర్చంట్స్.
శ్రీ వాసవి ఐస్ ఫ్యాక్టరీ.
యం. వేణుగోపాల్ ఎ. సి. ఎ.

శ్రీ వాసవి ఎంటర్‌ప్రైజెస్.
శ్రీ వాసవి ఫైనాన్సు కార్పొరేషను.
శ్రీ వాసవి సప్లయర్స్.
శ్రీ వాసవి హైరర్స్.
బొమ్మిశెట్టి రామనాథం & బ్రదర్సు కంపెని.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore(AP)